క్లుప్తంగా

ఉద్యమ కళాకారులకు ఉద్యోగాలు ఇవ్వాలి



మాట్లాడుతున్న మేకల నవీన్‌కుమార్

హుజూరాబాద్: తెలంగాణ ఉద్యమంలో ఆటపాటలతో ప్రజలను ఉత్తేజ పరిచిన కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించాలని కవి, గాయకుడు మేకల నవీన్‌కుమార్ ఆరోపించారు. బుధవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చాలామంది కళాకారులను విస్మరించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారులను గుర్తించి ఉద్యోగాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమం కోసం జీవితం పూర్తిగా త్యాగం చేశామన్నారు. విలేకరుల సమావేశంలో కళాకారులు శ్రీలత, రమ్య, చైతన్య, శ్యామల, రజిత, వెంకటేశ్ పాల్గొన్నారు.

నర్సరీని తొలగించాలని వినతి

జమ్మికుంట: మండలంలోని మడిపల్లి గ్రామ పరిధి శాంతినగర్‌కాలనీలో నివాస గృహాల్లోని మూతపడిన పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న నర్సరీని తొలగించాలని కాలనీవాసులు బుధవారం తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఈవోలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నర్సరీ నిర్వహణతో విషపురుగులు, పాములు తిరుగుతున్నాయని, కాలనీకి చెందిన పిల్లలు పాఠశాల ఆవరణలో ఆడుకుంటున్నారని ప్రమాదం జరిగే ఆస్కారం ఉందన్నారు. నర్సరీని తొలిగించాలని సర్పంచ్, కార్యదర్శులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, నివాస గృహాలకు దూరంగా నర్సరీని ఏర్పాటు చేయాలని కాలనీవాసులు సాంబయ్య, మధు, ఎండీ రఫీ, ఎండీ సలీం, రమేశ్, సారయ్య, కృష్ణస్వామి, ఎండీ రియాజ్, తదితరులు కోరుతున్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు అందజేత



పరీక్ష ప్యాడ్‌లతో విద్యార్థులు, టీచర్లు

చిగురుమామిడి: మండలంలోని బొమ్మనపల్లి జెడ్పీపాఠశాల పదో తరగతి విద్యార్థులకు బుధవారం హుజూరాబాద్ పట్టణానికి చెందిన గంగిశెట్టి మెమోరియల్ ట్రస్టు నిర్వాహకుడు జగదీశ్వర్ పరీక్ష ప్యాడ్‌లు అందించారు. పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం లక్ష్మణ్‌రావు, ఉపాధ్యాయులు రాజమౌళి, శామయ్య, జ్యోత్స్న పలువురు పాల్గొన్నారు.

ఎంపీ ఎన్నికల నిర్వహణపై సమావేశం



నాయకులతో చర్చిస్తున్న తహసీల్దార్

హుజూరాబాద్: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం ఆయా పార్టీలకు చెందిన నాయకులతో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణపై తహసీల్దార్ విజయ్‌కుమార్ సమావేశమయ్యారు. డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ ప్రచురణ, వివరాలు, కొత్త పోలింగ్ బూత్‌ల ఏర్పాటు తదితర అంశాలపై చర్చించారు. సమావేశంలో నాయకులు శశిధర, కె. శ్రీనివాస్, సాల్లు బాబు, ఎస్కే ఫయాజ్ ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ



నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

చొప్పదండి: పట్టణానికి చెందిన మాచర్ల హనుమంతు మృతిచెందగా మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ బుధవారం మృతదేహానికి నివాళి అర్పించారు. ఆర్నకొండకు చెందిన తమ్మడి కొమురయ్య గుండెపోటుతో చనిపోగా మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వెంట వినయ్‌కుమార్, చంద్రశేఖర్‌గౌడ్, జహీరొద్దీన్, గట్టయ్య, చోటు, రాజయ్య ఉన్నారు.

మహానంది పురస్కారం అందుకున్న రవికుమార్

కరీంనగర్‌కల్చరల్: ఎస్‌ఎస్ 24 టీవీ ఆధ్వర్యంలో కాకతీయ మహానంది అవార్డును హైదరాబాద్‌లో ఇటీవల ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ పసుల రవికుమార్ అందుకున్నారు. బుధవారం కరీంనగర్ ఎక్సైజ్ భవన్‌లో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ విజయభాస్కర్‌రెడ్డి చేతుల మీదుగా మహానంది పురస్కారం తీసుకున్నారు. డీఈపీవో శ్రీనివాసరావు, ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ తాతాజీ, వేములవాడ ఎక్సైజ్ సర్కిల్ రాము, కరీంనగర్ జిల్లా కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్ అసోసియేషన్ అధ్యక్షుడు నగేశ్‌గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

పొన్నంకు నీరా‘జనం’

- తొలిసారి మంత్రిగా జిల్లాకు రాక
- అడుగడుగునా ఘన స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు, ప్రజలు
- హామీలన్నీ నెరవేర్చుతాం
- రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



అమరవీరుల స్థూపం వద్ద మాట్లాడుతున్న మంత్రి ప్రభాకర్ గౌడ్



మంత్రి ప్రభాకర్ గౌడ్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న డీటీసీ చంద్రశేఖర్‌గౌడ్

తిమ్మాపూర్: రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి తొలిసారిగా కరీంనగర్‌కు వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌కు తిమ్మాపూర్ మండలంలో జనం నీరాజనం పట్టారు. అడుగడుగునా పొన్నంకు ఘన స్వాగతం పలికారు. తిమ్మాపూర్ మండలం రేణికుంట టోల్ ప్లాజా వద్ద మంత్రితోపాటు ఎమ్మెల్యేలు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం కుశనిగరం, బెజ్జంకి క్రాసింగ్, గుండ్లపల్లి, రేణికుంట వద్ద కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. కొత్తపల్లి, నుస్తులాపూర్, రామకృష్ణకాలనీ, ఆర్టీవో ఆఫీసు, ఎల్‌ఎండీలోని అమరవీరుల స్థూపం వద్ద కాంగ్రెస్ నాయకులు గజమాలలతో ఎదుర్కొన్నారు. తిమ్మాపూర్‌లోని రవాణాశాఖ కార్యాలయం వద్ద డీటీసీ చంద్రశేఖర్ గౌడ్ తోపాటు ఎంవీఐలు, ఏఎంవీఐలు, సిబ్బంది సన్మానించి, పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. గుండ్లపల్లి, అల్గునూర్ వద్ద భారీ క్రేన్‌లతో గజమాలలు వేసి స్వాగతించారు. పలుచోట్ల మహిళలు మంగళహారతులు, కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేస్తూ, టపాసులు పేల్చుతూ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు స్వాగతం పలికారు.

ప్రజల ప్రభుత్వం..

రాబోయే పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్‌కి విచ్చేసిన ఆయన నుస్తులాపూర్, ఎల్‌ఎండీ కాలనీలో ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యంతో కలిసి విలేకరులతో మాట్లాడారు. జిల్లాలోని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్నీ స్థానాలను గెలవడానికి క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తామని తెలిపారు. పదేళ్లుగా పార్టీ కోసం కష్టపడి తమ గెలుపునకు కృషి చేసిన ప్రతీ ఒక్కరి గెలుపు కోసం తాము కృషి చేస్తామని చెప్పారు. గతంలో నియంతృత్వ ప్రభుత్వం ఉండేదని, ఇప్పుడు ప్రజల ప్రభుత్వం వచ్చిందని అన్నారు. ప్రజా సమస్యలను ఎమ్మెల్యేలు, అధికారులతో పాటు తన దృష్టికి తీసుకువస్తూ పరిష్కారం చేసి ప్రజల మన్ననలు పొందుతామని తెలిపారు. జిల్లాలో పదేళ్లుగా కొనసాగిన నిర్లక్ష్య, నియంతృత్వ, అహంకారం, అబద్ధాల, అవినీతి పాలనను జయించి ప్రజలు మార్పుకోరుకున్నారని మంచి పాలనను అందిస్తామని చెప్పారు.

అన్నీ హామీలు నెరవేర్చుతాం...

జిల్లా అభివృద్ధికి సంబంధించి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, సంక్షేమం పేరుతో విద్యుత్‌శాఖ రూ.85 వేల కోట్ల అప్పు చేస్తే, పౌరసరఫరాల శాఖ రూ.56 వేల కోట్లు అప్పు చేసిందని, సమీక్ష చేయని శాఖల్లో ఎంత అప్పు ఉందో తెలుసుకుని ప్రజలకు వివరిస్తామని అన్నారు. ఆరు గ్యారంటీల్లో రెండింటిని అమలు చేశామని వాటిలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతోపాటు ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు వైద్య సేవలు అందించే పథకాలను ప్రారంభించామన్నారు. రైతుబంధు కాదు.. ఇక రైతు భరోసా పేరుతో విశ్వాసం కలిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తదన్నారు. వంద రోజుల్లో తప్పకుండా ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు సుధగోని లక్ష్మీనారాయణగౌడ్, కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, గోపు మల్లారెడ్డి, శ్రీగిరి రంగారావు, ధన్నమనేని సురేందర్ రావు, బుడిగె కొండయ్య, పోలు రాము, మామిడి అనిల్, ఎల్కపల్లి సంపత్, బండారి రమేశ్, కొత్త తిరుపతిరెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, సింగిరెడ్డి జనార్దన్ రెడ్డి, కాల్వ మల్లేశం, మాచర్ల అంజయ్య గౌడ్, అనోహర్, తొర్తి అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

పొన్నంను కలిసిన నాయకులు

వీణవంక: కరీంనగర్‌లో రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మండలంలోని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ సాహెబ్‌హుస్సేన్ ఆధ్వర్యంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు చదువు జైపాల్‌రెడ్డి, ఒడ్డెపల్లి కొంరయ్య, జున్నూతుల మధుకర్‌రెడ్డి, ఈదునూరి పైడికుమార్, తోడేటి రంజిత్, మ్యాడగోని శ్రీనివాస రాచపల్లి కుమార్, రాజయ్య, చీర బుజ్జయ్య ఉన్నారు.

వాటర్ ప్యూరిఫైయర్, సీపీయూ బహూకరణ



ప్రారంభిస్తున్న హెచ్‌ఎం పావని

చిగురుమామిడి: మండలంలోని సుందరగిరి జెడ్పీ పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి బదిలీపై వెళ్తున్న ఎడబోయిన రవీందర్ రూ. 30 వేల విలువ గల వాటర్ ప్యూరిఫైయర్, కంప్యూటర్ సీపీయూను బహూకరించారు. బుధవారం హెచ్‌ఎం పావనికి అందించి మాట్లాడారు. విద్యార్థులు ప్రతిరోజు స్వచ్ఛమైన నీరు తాగాలనే ఉద్దేశంతో అందజేసినట్లు రవీందర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రమేశ్, ఎస్‌ఎంసీ చైర్మన్ జీల సంపత్, సీఆర్‌పీలు, విద్యార్థులు, టీచర్లుపాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



ప్రణయ్‌ని అభినందిస్తున్న రాధాకృష్ణ

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట శ్రీప్రగతిస్కూల్ విద్యార్థి బొజ్జ ప్రణయ్ అండర్ -14 (25 కిలోలు) విభాగంలో ఎస్‌జీఎఫ్ తైక్వాండో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. బుధవారం విద్యార్థినిస్కూల్ కరస్పాండెంట్ అన్నదానం రాధాకృష్ణ, ప్రిన్సిపాల్ వెంకటనారాయణ, తైక్వాండో మాస్టర్ సంతోష్ అభినందించారు.

దేవాలయ భూమి కబ్జా చేయొద్దు



దేవాలయ భూమిలో ఏర్పాటు చేసిన హద్దులు

చొప్పదండి: నర్సరీ ఏర్పాటుతో దేవాలయ భూమికి ఎసరు పెట్టేందుకు చేసే ప్రయత్నాలను విరమించుకోవాలని మండలంలోని గుమ్లాపూర్ గ్రామస్తులు కోరారు. గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయానికి సంబంధించి ఏళ్లుగా ఖాళీ భూములున్నాయి. దేవాలయం ముందు తూర్పు, ఉత్తర భాగాల్లో ఉన్న భూముల్లో ఏటా బండ్ల ఉత్సవం, ఇతర ఊరేగింపులు నిర్వహిస్తున్నారు. గ్రామకంఠంలో స్థలాలన్ని నిర్మాణాలు కావడంతో స్కూలు బస్సులు, ఇతర పార్కింగ్ స్థలాలుగా మిగితా సమయాల్లో ఉపయోగపడుతోంది. ఈనేపథ్యంలో నర్సరీ నిర్మాణానికి గ్రామ శివారులోని భూములను ఉపయోగించాల్సింది పోయి, దేవాలయ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని మాజీ సర్పంచ్ ముష్కె వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ బత్తుల లక్ష్మీనారాయణ, కె.మల్లేశం, లక్ష్మయ్య, రవీందర్‌రెడ్డి, తదితరులు ఆరోపించారు. అనుమతి లేకుండా ఏర్పాటు చేస్తున్న నర్సరీని వేరొక చోటుకు తరలించాలని డిమాండ్ చేశారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ కొత్త వినీత

చిగురుమామిడి: మండలంలోని చిగురుమామిడి, సీతారాంపూర్, లంబాడిపల్లి, రేకొండ, చిన్నముల్కనూర్, రామంచ, ముదిమానిక్యం, నవాబుపేట్ గ్రామాలతో పాటు మరో ఆరు గ్రామాల్లో బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన 46 కల్యాణలక్ష్మి చెక్కులను బుధవారం చిగురుమామిడి జీపీ కార్యాలయంలో ఎంపీపీ కొత్త వినీత, ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్‌లతో పాటు ఎంపీటీసీలు, ఆర్‌ఐలు రాజు, శైలజ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన నాయకులు



ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

రామడుగు: మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కరీంనగర్‌లోని ఆయన స్వగృహంలో కలిసి సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బి.తిరుపతి, జిల్లా నాయకులు శ్రీనివాస్‌గౌడ్, శంకర్, ఎంపీటీసీ హరీశ్, నాయకులు శ్రీనివాస్, ఆసిఫ్, బాబు, జి. అజయ్, లక్ష్మణ్, చంద్రయ్య, అనిల్, శేఖర్, మల్లేశం, సుధాకర్, సల్లావుద్దీన్, సత్యం, పలువురు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కొక్కెరకుంట సింగిల్ విండో చైర్మన్ ఒంటెల మురళీకృష్ణారెడ్డి కరీంనగర్‌లోని ఎమ్మెల్యే స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కొండగట్టు దేవాలయం అభివృద్ధి కమిటీ సభ్యులు బండపెల్లి యాదగిరి, పుల్కం నర్సయ్య పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం



విరాళం అందిస్తున్న దాతలు

చొప్పదండి: పట్టణంలోని శ్రీవేంకటేశ్వర మణికంఠ ఆలయానికి పిల్లి ధర్మరాజు బుధవారం రూ. 12,345 విరాళం అందించారు. ఆయన కూతురు సౌజన్య జ్ఞాపకార్థం ఆలయ చైర్మన్ బొడిగె వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణకు నగదు అందించారు. ఆర్నకొండకు చెందిన మూల మణిశంకర్ రెడ్డి రూ. 5,016 విరాళం అందించారు. కార్యక్రమంలో మునిగాల సుధాకర్ గౌడ్, బొడిగె వెంకన్న, ఉస్కె రాజశేఖర్ రెడ్డి, ఎన్నం మునిందర్, శ్రీనివాస్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

చేగుర్తి ఇసుక క్వారీ రద్దు చేయాలి

కరీంనగర్‌రూరల్: చేగుర్తిలోని ఇసుక క్వారీని రద్దు చేయాలని కోరుతూ బుధవారం అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్‌కు కాంగ్రెస్ నాయకులు వినతి పత్రం సమర్పించారు. కరీంనగర్ మండలం చేగుర్తి, మానకొండూరు మండలం లింగాపూర్ గ్రామాల పరిధిలోని మానేరు వాగులో డి-సిల్టేషన్ పేరుతో ఇసుక క్వారీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు మూడు జేసీబీలను ఉపయోగించి పెద్దఎత్తున లారీల్లో ఇసుకను తరలిస్తుండటంతో భూగర్భ జలాలు అడుగంటిపోయినట్లు వివరించారు. మానేరు వాగులో ఇసుక తవ్వకాలను నిలిపివేయాలని ఎన్‌జీటీ తీర్పు ఇచ్చినా.. అక్రమంగా క్వారీ నిర్వహిస్తున్నారని తెలిపారు. భాషవేణి మల్లేశంయాదవ్, మూల వెంకటేశం, సంపత్‌కుమార్, సంజీవ్, గోపాల్, ఎలయ్య, వెంకటస్వామి, సురేందర్, రవీందర్‌రావు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక సమాఖ్య కమిటీ



జమ్మికుంట సాంస్కృతిక సంఘం కమిటీ

వీణవంక: మండలంలోని వల్బాపూర్ గ్రామ సాంస్కృతిక సంస్థల కళాకారుల సమాఖ్య నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు శాఖ హుజూరాబాద్ డివిజన్ అధ్యక్షుడు తాండ్ర శంకర్ తెలిపారు. గౌరవ అధ్యక్షుడిగా పల్లె రాజమల్లు గౌడ్, అధ్యక్షుడిగా నాంపల్లి కుమారస్వామి, ఉపాధ్యక్షులుగా మల్లయ్య, న్యాల సంపత్, ప్రధాన కార్యదర్శిగా ఉడుత సదయ్య, ప్రచార కార్యదర్శిగా న్యాల సాంబయ్య, సంయుక్త కార్యదర్శులుగా మారముల్ల సమ్మయ్య, సదానందం ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బోల్ల కొంరెల్లి, కొలిపాక రామస్వామి, గడ్డం నారాయణ, గోనెల సమ్మయ్య, పడాల సత్తన్న, దూలం సురేశ్, రవీంద్రచారి, వేముల అశోక్, రంగు లింగయ్య, మారముల్ల కొంరయ్య ఉన్నారు.

జమ్మికుంట: మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామంలో జిల్లా సాంస్కృతిక సంస్థల కళాకారుల సమాఖ్య అధ్యక్షుడు వైఎస్ శర్మ, హుజూరాబాద్ డివిజన్ అధ్యక్షుడు శంకర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి జమ్మికుంట మండల సాంస్కృతిక నూతన సంఘాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వేముల అశోక్, ఉపాధ్యక్షుడిగా రంగు లింగయ్యతోపాటు కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బోళ్ల కొమురెల్లి, నర్సింగోజు రవీంద్రాచారి, వీణవంక మండల గౌరవ అధ్యక్షుడు రామస్వామి, అధ్యక్షుడు గడ్డం నారాయణ, గోనెల సమ్మయ్య, దూలం సురేశ్, పడాల సత్తన్న, రాజమౌళిగౌడ్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో క్రమశిక్షణ అలవడుతుంది

కరీంనగర్‌రూరల్: విద్యార్థులకు క్రీడలతోనే క్రమశిక్షణ అలవడుతుందని ఆసియన్ గేమ్స్ కాంస్య పతక విజేత అగసరా నందిని అన్నారు. బుధవారం కరీంనగర్ మండలం నగునూరులోని ప్రతిమ వైద్య కళాశాలలో జరిగిన 20వ వార్షిక క్రీడోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులందరూ చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కోరారు. క్రీడలతో సమయపాలన అలవాటవుతుందని తెలిపారు. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులందించారు. ఈ కార్యక్రమంలో సీఏవో రాంచందర్‌రావు, డీన్ వివేకానంద, రిజిస్ట్రార్ ప్రసాద్‌రావు, ఏవో ప్రేంసాగర్‌రావు, పీడీలు వేణుకిషన్‌రావు, వెంకటేశ్వర్లు, స్పోర్ట్స్ కమిటీ సభ్యులు టీకేకే నాయుడు, ఆనందం, కిషన్‌రెడ్డి, మానస్, రూప్‌శిఖ, ప్రణయ్, ప్రశాంత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న ఆఫీసర్ డేనియల్

హుజూరాబాద్‌రూరల్: ఎన్‌సీసీ శిక్షణను క్యాడెట్లు సంపూర్ణంగా వినియోగించుకోవాలని తొమ్మిదవ తెలంగాణ బెటాలియన్ కమాడింగ్ ఆఫీసర్ డేనియల్ అన్నారు. మండలంలోని సింగాపూర్ గ్రామం కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్‌సీసీ అన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ ప్రారంభోత్సవ సభ నిర్వహించారు. ఈసందర్భంగా క్యాడెట్లనుద్దేశించి మాట్లాడారు. ఈ నెల 12 నుంచి 21వ వరకు సుబేదార్ మేజర్ సాగర్‌సింగ్ ఆధ్వర్యంలో మ్యాప్ రీడింగ్ క్రాఫ్ట్, డ్రిల్, వివిధ కార్యక్రమాలపై శిక్షణ ఇస్తారని తెలిపారు. శిక్షణకు ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, సంగారెడ్డి నుంచి దాదాపు 350 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ కెప్టెన్ డాక్టర్ రవీంద్రబాబు, అసోసియేట్ ఎన్‌సీసీ అధికారులు శ్రీలత, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్, ప్రశాంత్, మంగమ్మ పాల్గొన్నారు.

కొనసాగుతున్న పోస్టల్ ఉద్యోగుల సమ్మె



పట్టణంలోని తపాలా కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న ఉద్యోగులు

చొప్పదండి: సమస్యల సాధనకు గ్రామీణ తపాలా ఉద్యోగులు చేస్తున్న దేశవ్యాప్త సమ్మెలో భాగంగా చొప్పదండిలోని తపాలా కార్యాలయం ఎదుట బుధవారం ఉద్యోగులు సమ్మె నిర్వహించారు. కమలేశ్‌చంద్ర కమిటీ సిఫారసులు అమలు చేయాలని, పనికి తగిన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమ్మెలో పాల్గొనడంతో ఉత్తరాల బట్వాడా, నగదు డిపాజిట్, ఐపీపీ సేవలు, ఆసరా పింఛన్లు, ఇతర సేవలు నిలిచిపోయాయి. ఈ కార్యక్రమంలో దొంత లక్ష్మణ్, కోడూరి రాజశేఖర్, దామెర రోహిత్‌రెడ్డి, భీమనాతిని సుధాకర్, గాజుల సుదీప్త, తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ



ఆలయంలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వెంకన్న, శ్రీనివాస్, రాజ్‌కోటి

గన్నేరువరం: మండలంలోని ఖాసీంపేట గ్రామం శ్రీమానసాదేవి ఆలయంలో ఈ నెల 15న విడుదలయ్యే దళారి సినిమా పోస్టర్‌ను బుధవారం అర్చకులు మామిడాల నాగసాయిశర్మ ఆధ్వర్యంలో చిత్ర నటుడు బుర్ర రాజ్‌కోటి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గంప వెంకన్న, గన్నేరువరం మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు మాదారి శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆకృతి క్రియేషన్ బ్యానర్‌పై కరీంనగర్‌కు చెందిన సినిమా డైరెక్టర్ కాచిడి గోపాల్‌రెడ్డి, నిర్మాత ఎడవల్లి వెంకట్‌రెడ్డి చిత్రాన్ని నిర్మించినట్లు తెలిపారు. అలాగే లైన్ ప్రొడ్యూసర్‌గా అనిల్‌రెడ్డి వ్యవరిస్తున్నారని, సినిమాలో గన్నేరువరంకు చెందిన బుర్ర రాజ్‌కోటి నటించడం సంతోషకరమన్నారు. ప్రజలు, అభిమానులు చిత్రాన్ని ఆదరించి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పాత్రికేయులు తేళ్ల రవీందర్, ఆడెపు రాజ్‌కుమార్, ఆలయ కోశాధికారి లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతు చేపట్టాలి

- వైఎస్సార్‌టీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ నగేశ్

కరీంనగర్‌రూరల్: కరీంనగర్-రాయపట్నం రహదారిలో తీగలగుట్టపల్లి వద్ద నిర్మిస్తున్న ఆర్వోబీతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వైఎస్సార్‌టీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కె.నగేశ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్వోబీ నిర్మాణ పనులు జరుగుతున్న దాదాపు కిలోమీటరు వరకున్న డైవర్షన్ రోడ్డు పూర్తిగా గుంతలు పడినట్లు తెలిపారు. ప్రతిరోజూ వేల సంఖ్యలో ప్రయాణం చేస్తున్న రోగులు, వృద్ధులు, మహిళలు వాహనాలు గుంతల్లో పడటంతో అవస్థలు పడుతున్నారన్నారు. ఆర్వోబీ పూర్తయ్యేవరకు డైవర్షన్ రోడ్డును గుంతల్లేకుండా మరమ్మతు చేసేందుకు అధికారులు తగిన చర్యలు చేపట్టాలని కోరారు.

కేసీఆర్‌ను పరామర్శించిన కౌశిక్‌రెడ్డి



హుజూరాబాద్: హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్‌ను బుధవారం హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి పరామర్శించారు. కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిని గూర్చి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ ఆధ్వర్యంలో పార్టీని మరింత ముందుకు తీసుకెళ్తామన్నారు.